quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

ANDHRA PRADESH దినపత్రిక ఆంధ్రప్రదేశ్

సంపుటి-2 సంచిక-22 బుధవారం 2 అక్టోబర్ 2024

# కాలినడకన పవన్ కళ్యాణ్



### సెక్యూరిటీ సమస్యతో రోడ్డు మార్గాన తిరుమలకు చేరిక

**తిరుపతి, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ వ్యవహారం నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్ష విరమణ కోసం తిరుమల చేరుకున్నారు. అయితే ఆయన పర్యటనలో స్వల్ప మార్పులు చోటుకున్నాయి. ముందుగా అనుకున్న ప్రకారం పవన్ అలిపిరి చేరుకుని మెట్ల మార్గంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవాల్సి ఉంది. అయితే ఉపముఖ్యమంత్రి కాలిబాటన తిరుమలకు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సెక్యూరిటీ సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గానే తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతి పద్మావతి అతిథి గృహానికి పవన్ కళ్యాణ్ కాలినడకన బయలుదేరారు. శ్రీవారి మెట్ల మార్గం గుండా తిరుమలకు వెళ్లే అవకాశం ఉంది. తిరుమలలో గాయత్రి సదన్‌లో రాత్రికి బస చేయనున్నారు. బుధవారం శ్రీవారిని పవన్ దర్శించుకోనున్నారు. రోజంతా ఆయన తిరుమలలోనే ఉండనున్నారు. దీక్ష విరమించిన తరువాత గురువారం సాయంత్రం తిరుపతిలో నిర్వహించనున్న వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ పాల్గొననున్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్షలో ఉన్నారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష తీసుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్షను విరమించ నున్నట్టు ఇదివరకే ప్రకటించారు. కానీ భద్రత కారణంగా ఆయన మెట్ల మార్గంలో వెళ్లలేకపోయారు. దీంతో షెడ్యూల్ కంటే గంట ముందే రేణిగుంట విమానాశ్రయానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

# మిమ్మల్ని వదిలేదేలే..



### చేయరాని నేరాలు చేశారు

### ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం

### ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికే పెన్షన్

### వైసీపీ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు

### వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం

### కర్నూలు జిల్లాలో సీఎం పింఛన్ల పంపిణీ

**కర్నూలు, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హెూమ్ కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడంతో రాయలసీమ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసే అవకాశం మీకు కలుగుతుంది' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. 'మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. వైసీపీ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా చేశారు. వైసీపీ చేసిన తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. పాసు పుస్తకాల మీద కూడా వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పట్టా పాసు పుస్తకాల మీద రాజముద్ర తీసుకొచ్చాం. అన్న క్యాంటీన్లను మూసివేశారు. గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చేయరాని నేరాలు చేశారు.. రాష్ట్రాన్ని దోచుకున్నారు. రాష్ట్ర ఖజానాను పూర్తిగా దోచుకెళ్లారు' అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.'గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపించింది. గతంలో సీఎం మీటింగ్ ఉందంటే చాలు ప్రజలకు నరకం కనిపించేది. ఆయన కోసం అధికారులు పరదాలు కట్టేవారు.. చెట్లను నరికేసేవారు. మొత్తం పరిస్థితి దారుణంగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి సాగు నీరందించలేదు. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులను పూర్తిగా చెరిపివేశారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా పేదల భూములను ఆక్రమించుకున్నారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశాం' అని ఏపీ సీఎం అన్నారు.

## లూలూ ప్రతినిధులు కలిస్తే

# ఇంత హడావిడా?

### మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి



**విశాఖపట్నం, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో లులు ప్రతినిధులు కలిస్తే.. దానిని పెద్ద హడావిడి చేస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. పెట్టిన పెట్టుబడి.. స్థలం విలువలో సగం కూడా లేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. అందుకే లులు గ్రూప్ విశాఖలో పెట్టుబడులు పెడతామంటే.. గతంలో తమ ప్రభుత్వం అంగీకరించలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రత్యామ్నాయంగా ఇన్ ఆర్బిట్ మాల్ తీసుకు వచ్చామని బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో లులు గ్రూప్ సంస్థల పెట్టుబడి పెడతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆయన పై విధంగా స్పందించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని కార్మికులను ఎట్టి పరిస్థితుల్లో తొలగించడానికి వీలు లేదని ఆయన ప్రభుత్వానికి స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అందుకు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. స్టీల్ ప్లాంట్‌లోని నాలుగు వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులు డిమాండ్లను సైతం అమలు చేయాలని కోరుతున్నామన్నారు. గతంలో ఎన్నికల వేళ టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలు.. స్టీల్ ఎ÷-లాంట్ కోసం ఏం చెప్పారో.. ఆ మాటకు కట్టుబడి ఉండాలని కోరుతున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ పండగకు పప్పన్నం కాదు చారు అన్నం కూడా

## సిట్ దర్యాప్తు

# నిలిపివేత

### తిరుమల లడ్డూ వ్యవహారంలో నిర్ణయం

### సుప్రీంలో విచారణ కెళ్లడమే కారణం: డీజీపీ

**అమరావతి, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.. లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.. మరోవైపు సుప్రీంకోర్టులో సైతం విచారణ జరుగుతోంది.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుంది. కల్తీ నెయ్యి వివాదంపై సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీం కోర్టులో విచారణ జరుగు తున్న నేపథ్యంలో ఈనెల 3వరకు సిట్ దర్యాప్తు నిలిపివేస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కాగా.. సోమవారం లడ్డూ వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. దీనిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలని వైవీ సుబ్బారెడ్డి తరపు లాయర్లు వాదించారు. దీనిపై అభిప్రాయం చెప్పాలని కేంద్రాన్ని ఇప్పిటికే కోర్ట్ కోరింది. గురువారం మధ్యాహ్నం దీనిపై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సిట్ విచారణను తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. వాస్తవానికి దర్యాప్తు ఆపాలని కోర్టు ఆదేశించలేదు. కానీ ప్రభుత్వ తరపు లాయర్ల సూచన మేరకు సిట్ విచారణ 3వ తేదీ వరకూ నిలిపివేస్తున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు.

## దసరా రద్దీకి

# 6,100 స్పెషల్ బస్సులు




### ఏపీఎస్ఆర్టీసీ ప్రకటన

**విజయవాడ, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** దసరా పండగ సందర్భంగా ఏపీలోని ప్రయాణికులకు ఆర్టీసీ యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీఎస్ఆర్టీసీ తరపున 6,100 స్పెషల్ సర్వీస్ లు నడిపేందుకు సిద్ధమైంది. అక్టోబర్ 4 నుంచి 11వ తేదీ వరకు అంటే దసరా పండగకు ముందు 3,040 బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇక దసరా మూడు రోజుల రద్దీ పెద్దగా ఉండదు కాబట్టి స్పెషల్ సర్వీస్‌లకు బ్రేక్ ఇచ్చారు అధికారులు. దసరా తర్వాత అంటే అక్టోబర్ 12 నుండి 20వ తేదీ వరకు 3,060 స్పెషల్ సర్వీస్ లను ఏపీఎస్ఆర్టీసీ నడిపేందుకు నిర్ణయించింది. రాను పోను ప్రయాణ టికెట్లు ఒకేసారి బుక్ చేసుకునేవారికి ఏపీఎస్ఆర్టీసీ రాయితీ కూడా ప్రకటించింది. తిరుగు ప్రయాణానికి కూడా టికెట్ బుక్ చేసుకుంటే టికెట్ రేటులో 10శాతం రాయితీ ఇస్తారు. విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ మధ్య నడిచే ఏసీ బస్సులకు కూడా ఈ రాయితీ సౌకర్యం వర్తిస్తుంది. తెలంగాణ ఆర్టీసీ 6వేలు, ఏపీ ఆర్టీసీ 6,100 మొత్తంగా 12,100 స్పెషల్ సర్వీస్ లు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు దసరా సందర్భంగా అందుబాటులో ఉంటాయనమాట.

## అన్నమయ్య జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

### లారీ, బస్సు ఢీకొని 40మందికి గాయాలు

**అన్నమయ్య, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** అన్నమయ్య జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కురబలకోట మండలం సర్కారు తోపు వద్ద లారీ, ఆర్టీసీ బస్సు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను జేసీబీ సాయంతో బటయకు తీశారు. ఇద్దరు డ్రైవర్ల పరిస్థితి విషమంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెట్టిన పంగనామాలు చాలు

### ఇక పాలనపై దృష్టి పెట్టండి: ప్రకాష్ రాజ్



**హైదరాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఎవ్వరు వదిలినా నేను వదలా బొమ్మాళీ.. నేను వదలనంటే వదలా.. అనే రీతిలోనే ఉంది నటుడు ప్రకాష్ రాజ్ తీరు. ఏపీ తిరుమల లడ్డు వివాదంపై ప్రకాష్ రాజ్ ట్విట్టర్ వేదికగా ఇంకా వార్ కొనసాగిస్తున్నారు. తిరుమల లడ్డు తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిందంటూ సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం పవన్ సైతం ఈ వివాదంపై ఘాటుగా స్పందించారు. అంతేకాదు%ౌ% మహా ప్రసాదం కల్తీ పాపం వైసీపీదేనని ఆరోపిస్తూ.. తన ట్విట్టర్ వేదికగా సైతం వైసీపీపై విమర్శలు సాగించారు. అయితే ఈ వివాదం సాగుతున్న సమయంలోనే ప్రకాష్ రాజ్ ఎంటర్ అయ్యారు. ఇక అంతే ఎవ్వరు ఆపినా.. నేను ఆగేదేలేదన్నట్లు ఉంది ఆయన వ్యవహారం. తాజాగా ఓ ట్వీట్ చేసి పరోక్షంగా పవన్ కు సవాల్ విసిరినట్లయింది. లడ్డు వివాదం సాగుతున్న సమయంలో.. తొలిసారిగా ప్రకాష్ రాజ్ స్పందిస్తూ.. పవన్ గారూ.. అధికారంలో ఉంది మీరే. జరిగిన కల్తీపై విచారణ సాగించండి.. అంతేగానీ సనాతన ధర్మం అంటూ ఎందుకు లేనిపోనీ వివాదాలు తీసుకు వస్తారంటూ సలహా ఇచ్చారు.

# సుప్రీంలో కేఏ పాల్ పిటిషన్

**న్యూఢిల్లీ, అక్టోబర్1:** తిరుపతి లడ్డూ వివాదంపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తిరుపతి లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని, తిరుపతిని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. 740 మంది క్యాథలిక్స్ కోసం వాటికన్ ప్రత్యేక దేశంగా ఉందని.. కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుమల తిరుపతిని యూనియన్ టెర్రిటరీగా చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. లడ్డూ కల్తీ వివాదంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జూలై నెలలో నివేదిక వస్తే సెప్టెంబర్‌లో దీని గురించి మాట్లాడారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు వంటి నేతలు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడు తున్నారన్నారు.

# సబ్సిడీపై పంచదార, కందిపప్పు



**గుంటూరు, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** రేషన్ కార్డుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సబ్సిడీ ధరపై కందిపప్పు, పంచదార అందించనుంది. ఈ మేరకు గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సబ్సిడీపై కార్డుదారులకు కిలో కందిపప్పు, అరకిలో పంచదార పంపిణీ చేశారు. ఈ నెల నుంచి ఒక్కో కార్డుదారునికి రూ.67కే కిలో కందిపప్పు, రూ.17కే అరకేజీ చక్కెర పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరుగుతుండగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా, బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు క్వాలిటీని బట్టి రూ.150, రూ.160, రూ.170 ఉండగా.. కిలో షుగర్ ధర రూ.50కి పైగా పలుకుతోంది. దీని ద్వారా రాష్ట్రంలో 4.30 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని వెల్లడించారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

### త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ

### హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక పక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రకటించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక పక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక పక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు. 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ (సివిల్)- 3580, కానిస్టేబుల్ -2520 పోస్టుల భర్తీకి సంబంధించిన పక్రియ వాయిదా పడింది. కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు.

quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

తెలంగాణ



7

పూల పండుగ

## వచ్చేసింది

నేడు మహాలయ అమావాస్య

## సొంతగడ్డపై చరిత్ర సృష్టించిన భారత్

రెండో టెస్టులో చిరస్మరణీయ విజయం

టెస్ట్ సిరీస్ టీమిండియా కైవసం




2

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 22 | బుధవారం 2 అక్టోబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# మూసీ తొలిఅడుగు

## ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

ప్రక్షాళన పనులు వేగవంతం

పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

ఖాళీ చేసిన వారిని డబుల్ బెడ్రూం ఇళ్లకు తరలింపు



**హైదరాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను

మిగతా 2లో..



## రుణమాఫీ చేయాల్సిందే

ఇందిరాపార్కు వద్ద ముగిసిన బీజేపీ రైతుదీక్ష

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతల మండిపాటు

**హైదరాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** సోమవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ముగిసింది. సోమవారం రాత్రి దీక్ష శిబిరంలోనే నిద్రపోయిన బీజేపీ నేతలు తిరిగి మంగళవారం ఉదయం దీక్ష ప్రారంభించారు. 24 గంటలపాటు సాగిన ఈ దీక్షలో పాల్గొన్న బీజేపీ కీలక నేతలు.. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రికి వయసు అయిపోయిందని, ప్రభుత్వాన్ని మేల్కొలిపేలా దీక్ష సాగిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గిట్టుబాటు ధర లు ఎంత ఉన్నాయి. మోదీ హయాంలో రైతు గిట్టుబాటు ధరలు ఎలా పెరిగాయో కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు పచ్చి మోసాలు గా మిగిలి పోయాయని, ఈ దీక్షలు ప్రతి జిల్లా కు విస్తరించాలని పిలుపునిచ్చారు. డబ్బున్నోళ్ల దగ్గర వసూళ్ల కోసమే హైడ్రా ను ఏర్పాటు చేశారని మండిపడ్డారు అరవింద్. కాంగ్రెస్ నాయకులు రైతులు, మహిళలు,

మిగతా 2లో..

## ఓటేయలేదని పగబట్టిన సీఎం

మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

ఎమ్మెల్యేలతో కలిసి అంబర్‌పేటలో పర్యటన



**హైదరాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూఠో.. దిల్లీ మే

మిగతా 2లో..



## అడ్డుకోవడమే కాంగ్రెస్ పని

తప్పుడు వాగ్దానాలతో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా

కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం

హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**చండీగఢ్, అక్టోబర్1:** హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం

మిగతా 2లో..

## బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు

25 మంది చిన్నారులు మృతి



**బ్యాంకాక్, అక్టోబర్1:** థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్

మిగతా 2లో..



లైసెన్స్‌డు రివాల్వర్

## మిస్‌ఫైర్

నటుడు గోవిందా కాలులోకి దూసుకెళ్లిన బుల్లెట్

హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

బెంగాల్‌లో మళ్లీ

## జూడాల ఆందోళన

భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

సీఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం



## ఇజ్రాయిల్ దిమ్మతిరిగే ప్లాన్

ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే ఇజ్రాయెల్ గూఢచారి

**ఇజ్రాయిల్, అక్టోబర్1:** హిజ్బుల్లాను పాతాలంలోకి తొక్కేందుకు ఇజ్రాయిల్ వేసిన ప్లాన్ తెలిస్తే దిమ్మతిరగాల్సిందే. అవును హిజ్బుల్లా అధినేత సగ్రల్లా లొకేషన్ సమాచారాన్ని ఇజ్రాయిల్ అధికారులకు అందించింది ఎవరో కాదు ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే అంటా. ఈ విషయాన్ని

మిగతా 2లో..

## శాసనమండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి

4న విప్‌గా బాధ్యతలు స్వీకరణ



**వికారాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పితృపక్షం అమావాస్య ముగియనుండడంతో

మిగతా 2లో..



## నేటి నుంచి స్కూళ్లకు సెలవులు

తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

**హైదరాబాద్, అక్టోబర్1 (క్విక్ టుడే న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి

మిగతా 2లో..